కథ

# బాలన్స్

-బాబ్జి

మండు వేసవిలో మధ్యాహ్నం ఊరంతా ఒక్కసారి భగ్గున తగలబడుతున్నట్టు మంటలు. నిజానికా మంటలు బయటలేవు. నా గుండెల్లో అగ్నిపర్వతం బద్దలయి, లావాతో నా శరీరాన్ని దహించివేస్తుంది.

చేతిలో రెండు కవర్లు తెల్లత్రాచు పాముల్లా బుసలు కొడుతున్నాయి.

ఆ నక్సలైట్ వెధవ తను ప్రేమించిన అమ్మాయిని రిజిష్టర్ మారేజ్ చేసుకుంటున్నానని, నేనూ, ఆనందా సాక్షి సంతకం చేయడానికి రావాలని అడగడం, నేను వెళ్లడం, అక్కడక్కడ జరిగింది తలుచుకుంటే వళ్లంతా కంపరం ఎత్తుతుంది.

అంతా అసహ్యంగా కాలుతున్న శవం కంపుగొడుతున్నట్టు యేహ్యంగా ఉంది.

అన్నిటికన్నా ఘోరం ఏమిటంటే ఆనంద, తను ప్రేమించిన వాణ్ణి నన్ను చేసుకోపోతే పోయింది. ఆ జులాయి వెధవని, అందునా తనకంటే అయిదేళ్లు చిన్నవాణ్ణి పెళ్లి చేసుకోవడం తలుచుకుంటే వళ్లంతా తేళ్లూ, జెర్రూ ప్రాకుతున్నట్టుంది.

ఆనంద తండ్రి, మా నాన్న బాల్యమిత్రులు, వాళ్ల పల్లెటూళ్లో కాలేజి లేకపోవడంతో తనని మా ఇంటనుంచి చదివించడానికి తీసుకొచ్చారు.

ఆనంద ఇంటర్లో చేరేనాటికి నేను డిగ్రీ ఫైనల్లో ఉన్నా. మా సుధాకర్‌గాడు రెండోసారి ఎలాగైతేనే సెవంత్ గట్టెక్కి ఎయిత్‌క్లాసులో కొచ్చాడు.

పల్లెటూరు నుంచి వచ్చిన మనిషేమో ఆనంద బొందు లంగాలతో, పమిట చెల్లాలతో పద్ధో శతాబ్దం మనిషిలా ఉండేది. నన్ను చూస్తే చాలు ముడుచుకు పోయేది. తోటి కుర్రాళ్లతో ఎంత క్లోజ్‌గా మూవయినా, ఆడపిల్లలతో నేను చాలా రిజర్వ్‌డ్‌గా ఉండేవాణ్ణి.

ఇద్దరం ఎంత ఉత్తర, దక్షిణ ధ్రువాలమైనా కలిసి కాలేజికి వెళ్లిరావడంతో చనువేర్పడసాగింది. ఇంటర్ పూర్తయ్యేనరికి తనని పట్నంపిల్లని చేయగలిగాను. ఇందులో నా గొప్పతనం కంటే తనతోటి విద్యార్థినుల పాత్ర అత్యధికం.

తను డిగ్రీకొచ్చింది. నేను పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్నాను. అప్పటికి మేం కొంత దగ్గరయ్యాం. నిజానికది ఒన్‌వే ట్రాఫిక్కే.

తన దృష్టిలో నేనో హీరోని.

నన్నంతగా ఆరాధించే అమ్మాయి సాంగత్యం నాకెంతో ఆహ్లాదం కల్గించేది.

ఓ రోజు పార్కులో కూర్చున్నాం.

పశ్చిమాకాశం సూర్యస్పర్శతో అరుణరాగాలల్లు కొంటుంది.

చల్లగాలి పచ్చిక పయ్యెదతో సయ్యాటలాడుతుంది. పచ్చిక పచ్చదనం ఆకాశపు నీలాన్ని వెక్కిరిస్తుంది.

ఉన్నట్టుండి "నా మీద నీ అభిప్రాయ మేమిటి?" అని అడిగింది ఆనంద.

"అందమైనదానివి, ఆనందం ఇల్లైనదానివి." అన్నాను నవ్వుతూ కవితా ధోరణిలో.

"వేళాకోళం గాదు సీరియస్‌గా అడుగుతున్నాను" అంది చిరుకోపం తెచ్చుకుంటూ.

"ఏమీ లేదు".

"ఏమీ లేదా?"

"అలా అని ఏమీ లేకపోవడమూ గాదు."


"నీ మోహన ప్రసాద్ కవిత్వం కట్టిపెట్టి సరిగ్గా చెప్పు" అంది.

ఒక్క నిమిషం ఆగి "నువ్వంటే నాకిష్టం" అన్నాను.

"అవును అది తెలుసు. అదెలాంటి ఇష్టం?" అడిగింది.

"నిజం చెప్పనా?"

"చెప్పు".



"తర్వాత కోపంతో చెంప పగలకొట్టకూడదు."

"అది నువ్వు చెప్పే విషయాన్ని బట్టి ఉంటుంది." అంది కవ్వింపుగా చూస్తూ.

"ఐ లవ్ యూ" అన్నాను.

"ఈజిట్" అంది విస్మయానందాలు మిళితమైన కంఠంతో.

ఆమె రెండు చేతుల్నీ నా చేతుల్లోకి తీసుకుని



## కొత్త అందం

### ఈషా

సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకునిగా పేరుపొందిన 'జీన్స్' శంకర్ తన తాజా చిత్రానికి 'ఈషా కోపేకర్' అనే కొత్త అందాన్ని సెలెక్ట్ చేశాడు. చక్కటి శరీర సౌష్ఠవం, పొడుగైన కాళ్ళు, ముద్దులొలికే ముఖంతో వున్న ఈషా పరిశ్రమలో ఎవరికి కావలసిన దాన్ని వారికి అందిస్తాననీ స్టేట్‌మెంట్‌లిస్తోంది. ఈనరికే ఈ పిల్లని టెస్ట్ చేసిన ప్రముఖులు ఇది నిజమేనంటున్నారు.

ముద్దుపెట్టుకుంటూ "ఎస్! ఐ రియల్లీ లవ్ యూ!" అన్నాను.

ఉధృతమైన సిగ్గుతో ఆమె తల వంచుకొంది. ఆ బుగ్గల్లో ఎరుపుకి పశ్చిమాకాశం మరింత ఎర్రబారింది.

"చేతుల్ని ముద్దు పెట్టుకుంటేనే అంత సిగ్గుబడి పోతున్నావు మరి...?" అని కవ్వింపుగా చూసాను.

"ఛీ.పో!" అని నా చెంపమీద చిన్నగా కొట్టింది.

"ప్లీజ్ ఆనందా! ఐ వాంట్ యువర్ కిస్" అన్నానా నందోద్వేగాలతో.

"ఛీ! పబ్లిక్‌లోనా?" అంది సిగ్గుకి చిరుకోపం కలిపి.

"మరి?"

"పెళ్లాయ్యాక" అంది మాటల్ని కూడదీసుకుంటూ.

"ఊ పెళ్లయ్యాక?" రెట్టించాను.

"మొదటి రాత్రి" అంది సిగ్గుతో చేతుల్లో ముఖం దాచుకొని.

"అప్పుడవన్నీ ఎలాగు తప్పవ్. ఇప్పుడద్వాన్స్‌గా ఒక్క ముద్దు." అన్నాను.

"నో" అంది తర్జని చూపిస్తూ.

"ఊహూ! కుదర్దు" అన్నాను మారాం చేస్తూ.

## అచ్చిరాని ప్రేమ

మొన్నటి వరకూ రాహుల్ రాయ్‌ని అంటి పెట్టుకుని తిరిగిన సుమన్ రంగనాథ్ రాహుల్ వదలివేయడంతో ఊరూపటేల్ అనే కోటీశ్వరుడిని పట్టింది. గత రెండు నెలలుగా నైట్ క్లబ్బుల్లోనూ, పార్టీల్లోనూ రాసుకు పూసుకు తిరిగిన వీళ్ళిద్దరూ ఒకరి మీద ఒకరికి అనుమానం పెరగడంతో ఎవరి దారుల్లో వారు కొత్త కుంపటి కోసం వెదుక్కుంటున్నారట. మీకేమైనా ఓపిక వుంటే ప్రయత్నించకూడదూ!





"అయితే సరే. రాత్రికి."

"నిజంగానా?" అన్నాను ఆనందంతో.

"ఊ" అంది గోముగా.

"అయితే రాత్రికి నా గదిలో నీ కోసం ఎదురు చూస్తూ ఉంటాను." అన్నాను.

" ఎదురు చూడొద్దు. ఎంత త్వరగా నిద్రపోతే అంత త్వరగా వచ్చి ముద్దిస్తా." అంది నవ్వి.

"ఏంటి? నిద్రపోతేనా?"

"అవును. నిద్రపోతే కల్లో వచ్చి ఇస్తా" అంది చిలిపిగా నవ్వుతూ.

"అమ్మదొంగా! ఎంత మాయ?" అన్నాను ఆమె వైపు జరిగి.

"మాయలేదు నిజం" అంది నాకు దగ్గరగా జరిగి.

అలా మొదలయిన మా ప్రణయం దిన దిన ప్రవర్ధమానమై సంవత్సరంలో పరాకాష్ట చెందింది.

ఆ మరుసటేడు మా సుధాగాడు టెన్త్ ప్యాసై ఇంటర్లో కొచ్చాడు. ఆయేడే డాడీ రిటైర్ అయ్యారు.

నేను ఎమ్మే పూర్తి చేసి సంవత్సరం గడుస్తున్నా జాబ్ వచ్చే అవకాశాలు కనబడటం లేదు.

చెల్లి పెళ్లికోసం తీసుకొన్న లోను పోగా నాన్న చేతి కొచ్చింది యాభైవేలు కూడా లేదు. అది ఫిక్స్‌లో వేసారు. వచ్చే వడ్డీ, ఆనందకు వాళ్ల నాన్న పంపుతున్నా మూడొందలూ వీటితోనే ఇల్లు గడవాలి. అటువంటి గడ్డురోజుల్లో నాకు ఉద్యోగం ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నాం.

అమ్మ చేతిగాజులు కుదవబెట్టి తమ్ముణ్ణి కాలేజీలో చేర్చారు నాన్న.

ఆరోజు చీకటితోనే ఆనందా, నేనూ జాగింగ్‌కు బయలుదేరాం. ఉదయం ఎనిమిది గంటలకి గాని సూర్యున్ని చూడని మా సుధాకర్‌గాడు మాకు సైకిల్‌మీద ఎదురయ్యాడు. వాడి వెనక సైకిల్‌కి న్యూస్‌పేపర్ల కట్ట.

"ఏమిట్రా ఇది?" అన్నాను కొంచెం కోపంగా.

"ఉదయం ఖాళీయేగా పేపర్‌బాయ్‌గా చేరాను." అన్నాడు.

"కాలేజీకొచ్చినా ఇలాంటి మురికి పన్లు మానవా?" అంది ఆనంద కోపంగా.

తనవంకో చిరునవ్వు విసిరి మమ్మల్ని దాటిపోయాడు వాడు.

కోపంతో విషయం డాడీకి చెప్పింది ఆనంద.

వాడు రాగానే "ఏమిట్రా?" అని అడిగాడు నాన్న.

"వాళ్లు జాగింగ్ చేస్తునట్టే, నేనూ ఉదయాన్నే సైక్లింగ్ చేస్తున్నాను. పాకెట్ మనీగా ఉంటుంది గదాని వెనక పేపర్లు పెట్టుకుంటున్నాను." అని ఇంక మాట్లాడవలసింది లేదన్నట్టు లోపలికి వెళ్లిపోయాడు.

## కాశ్మీరా అందాలు బట్టబయలు.

సినిమాల్లేక దగ్గరౌతున్న కాశ్మీరాషా అందాలన్నీ సెట్లో అందరూ ఫ్రీగా చూసేశారట. షూటింగ్ జరుగుతుండగా ఓ కంతిరి బొద్దింక ఈవిడగ్గారి బట్టల్లో దూరిందట. దాంతో భయపడి బట్టలన్నీ తీసిపారేసేసరికి కెమేరామెన్ సందట్లో సడేమియా అన్నట్టు ఆ అందాలన్నీ కెమేరాకెక్కించేశాడట! కాని మనం చూడ్డానికి వీల్లేదండోయ్! ఎందుకంటే దర్శకుడు ఆ రీలు పట్టుకుపోయి చూసుకుంటున్నాడట!



ఆరునెలలుగా బందయిపోయిన చేపలు, మాంసాలు మరుసటి నెలనుంచి మా ఇంటి వంటకాల్లో ప్రత్యక్షం కాసాగాయి. ఆ సంవత్సరం నుంచి మావాడి టెరము ఫీజులు గాని, పరీక్ష ఫీజులు గాని మా నాన్న కట్టలేదన్న విషయం నాకు తెలుసు.

అయితే వాడు రాత్రులు గల్లంతయిపోవడం, అప్పుడప్పుడూ తాగి రావడం అమ్మా, నాన్నలకు చాలా మనస్తాపం కలిగించింది. వాణ్ణి కంట్రోల్ చేయడానికి నేను మందలిద్దామంటే ఎక్కడ తిరగబడతాడోననే భయం నాకు.

మరుసటి సంవత్సరం వాడు డిగ్రీలోకి రావడం, రోడ్డుమీద చిన్నగది తీసుకొని టైపు ఇనిస్టిట్యూట్ పెట్టడం నాకు వింతగానే ఉంది. అంతకన్న వింత వాడి ఖరీదయిన బట్టలు, జేబునిండా డబ్బు.

వాడి కందరూ స్నేహితులే.

నేను లైబ్రరీకెళ్లి పేపర్లు తిరగేస్తూ, ఇంటికొచ్చి అప్లికేషన్లు పెడుతూ నిరుద్యోగం చేస్తున్నాను.

వాడు డిగ్రీలో కొచ్చాక మరీ బిజీ అయిపోయాడు.

ఉదయం పేపరు వేసి, తొమ్మిది వరకూ ఇనిస్టిట్యూట్ తర్వాత ఆనందతో కాలేజీకి, సాయంత్రం ఎనిమిది వరకూ ఇనిస్టిట్యూట్, తర్వాత నాలుగు మెతుకులు తిని ఏదో పత్రికాఫీసులో ప్రూఫులు చూడ్డానికి పోతాడు.

సెలవు రోజుల్లో మందుపార్టీలు, స్నేహితుల్తో డిస్కోలు వాడిదంతా అదో ప్రపంచం. నిజానికిప్పుడు కుర్రకారుదంతా అదే ప్రపంచం అనుకోండి.

సరే అసలు విషయానికొద్దాం.

ఆనంద ఫైనలు పరీక్షలు రాసింది. రెండు మూడు రోజుల్లో వాళ్ల వూరు వెళ్లిపోతుంది. ఆనందని నాకు చేసుకుంటే బాగుంటుందని అమ్మతో నాన్నగారనడం నాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పొంగిపోయాను.



ఇంతలో పిడుగుపాటు.

ఈ నక్సలైటు వెధవ నన్ను లాక్కుపోవడం. నేను వెళ్లడం అక్కడ వధూవరులు ఆనందవల్లి, సుధాకర్ అని విని షాక్ తిన్నాను. ఆ షాక్ నుంచి తేరుకోకముందే నాతో సాక్షి సంతకం పెట్టించేసారు.

ఇద్దరూ దండలు మార్చుకొని చెరో కవరూ నా చేతిలో పెట్టారు.

ఆ కవర్లే ఇవి.

పాముల్లా బుసలు కొడుతున్నాయి.

పాములయినా తప్పదు.

ఆ పుట్టలో ఏ పాముందో విప్పి చూడక తప్పదు.

అప్రయత్నంగా మొదటి కవరు విప్పాను.

అన్నయ్యా,

మా పెళ్లి నిజంగా నీకు షాకే. అందులో నేను నీకు చేసిన అన్యాయాన్ని నువ్వు క్షమించకపోవచ్చు.

వల్లి నిరుటివరకూ నిన్ను ప్రేమించిన మాట నిజమే. ఇప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉందేమో కూడా. అయితే ఆమె అందరిలాంటి ఆడదే. ఆడవాళ్లు మగవాళ్లకంటే ప్రాక్టికల్ మనుషులు. అందుకే గామోసు నన్ను ఎంచుకొంది ఆనంద. నేను తనని కాదనలేదు. సెక్స్ విషయంలో ఆమె నాకు వచ్చింది. అందుకే ముందడుగు వేసాను. ఇందులో నా తప్పు లేదని, మన్నించమని అడగలేను. ఎందుచేతంటే అది నా పాలసీకి తప్పు కాని, అన్యాయం గానీ, మోసం గాని సక్సెస్ కావడమే నాకు ముఖ్యం.

–ఇట్లు<br>
నీ తమ్ముడు,<br>
సుధాకర్.

రెండోకవరు ఆటోమేటిగ్గా విప్పాను.

ప్రసాద్ గారూ!

మన్నించమని అడిగే అర్హత నాకు లేదు.

మీరు ఉత్తములు. మిమ్మల్ని కాలదన్నుకోవడం నాకు కూడనిదే. నేను మీకు పైకి కనిపించే ఆనందను కాను. నాలో ఒక రాక్షసి, జంతువూ ఉంది. దాని పేరే ఆడది.

నేను మిమ్మల్నెంతగా ప్రేమించినా నా సరదాలూ, కోరికలూ తీరే మార్గం మీ దగ్గర కనబడలేదు. మూడు సంవత్సరాలుగా ముద్దు అడుగుతున్నారే కాని, మగవాడయి ఉండీ ధైర్యం చేసి ఒక్కసారీ నన్ను ముద్దు పెట్టుకోలేకపోయారు. మూడేళ్లలో ఒక్కసారన్నా ఒక్క రూపాయి పూలు కొని నా తల్లో తురమలేకపోయారు.

సుధ తన మొదటి సంపాదనలో వంద రూపాయలు ఖర్చు పెట్టి నాకు కావలసిన కాస్మోటిక్స్ కొనడమే గాక మరో వంద పెట్టీ పెద్ద పూలబోకే తెచ్చాడు. అందులో ఒకే ఒక వాక్యం. 'విత్ ఎడ్మైర్ యువర్ బ్యూటీ'.

అప్పటి నుంచీ నా మనసు తులామానం అయి మొగ్గసాగింది.

అతని ఒక్కో విజయం నన్నొక్కో అడుగు అతని వైపు వేయించాయి. అతని కృషి, పట్టుదల, చాకచక్యం నన్నటువైపు మొగ్గించాయి. ఎం.ఏ. చదివినా మీ డిగ్రీలు వేస్టు. మీలో నిరాశ, నిస్పృహ గూడు కట్టుకుని ఉన్నాయి. రేపు ఉద్యోగం వచ్చినా అదో తపస్సుగా భావించి, ఛాలెంజ్‌గా తీసుకొని పట్టుదలతో చేయలేరు.

అందుకే...అందుకే నేను సుధాని ఎంచుకున్నాను.

ఆతను నా ఇగోనీ, ఆడతనాన్ని సంతృప్తి పెట్టగలడు.

మిమ్మల్ని చేసుకుంటే, మిమ్మల్ని సాధిస్తూ నేనూ నిరాశా, నిస్పృహల్లో బ్రతకవలసి వచ్చేది.

అందుకే మనిద్దరి సంబంధం తప్పిపోయినందుకు ఆనందపడదాం.

– ఇట్లు<br>
మీది కాలేని<br>
ఆనందవల్లి.